పోలీస్ కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న అడిషనల్ ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ గత నెల 23వ తేదీ అనారోగ్యంతో మరణించిన ఎఆర్ కానిస్టేబుల్ ఆనంద్‌మోహన్ భార్య ఉషారాణికి సోమవారం ఎస్పీ కార్యాలయంలో అడిషన్ ఎస్పీ తక్షణసాయం కింద లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అడిషనల్ ఎస్పీ మతుడి కుటుంబానికి భరోసా ఇస్తూ పోలీస్ డిపార్టుమెంటు తరపున వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

నీటి బిల్లుల కోసం

రోడ్డెక్కిన వైసిపి నేతలు

- జాతీయ రహదారిపై ధర్నాకు దిగిన బాధితులు
- పెద్దిరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్సీ భరత్
- నెలాఖరు లోపు బిల్లులు చెల్లిస్తామన్న మంత్రి హామీతో ధర్నా విరమణ

పంచాయతీ కార్యాలయానికి తాళం వేసిన బాధితులు

ప్రజాశక్తి- శాంతిపురం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమ గ్రామాలలో నీటిఎద్దడిని ఎదుర్కొంటున్న ప్రజలకు తాగునీటి సరఫరా చేశామని అలాంటి తమకు బిల్లులు చెల్లించకపోవడం దారుణమంటూ తాగునీరు సరఫరా చేసిన కాంట్రాక్టర్లు రోడ్డెక్కిన వైనం శాంతిపురంలో జరిగింది.

2019 జూన్ నుంచి 2021 జూన్ వరకు రెండు సంవత్సరాల పాటు మండలంలో ప్రజలు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొన్నారు. అందుకు రానున్న ఎన్నికల్లో ఎంపిటీసీ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందాలనే ఉద్దేశంతో ప్రతిఇంటికి తాగునీటి సరఫరా చేశామని బాధితులు వాపోయారు. పార్టీ కోసం కష్టి చేసిన తమకు రెండు సంవత్సరాలైనా బిల్లులు చెల్లించకపోవడం దారుణమంటూ వాపోయారు. ఈవిషయంపై తాగునీటి సరఫరా బాధితులు సోమవారం మండల కార్యాలయానికి చేరుకుని ఎంపిపీతో తొలుత సమావేశమయ్యారు. ఈసమావేశంలో ఎంపిపీ కే.వసుంధర కోదండరెడ్డి మాట్లాడుతూ తాను ఈ సమస్యపై పోరాడేందుకు మీతో పాటు సంసిద్ధంగా ఉన్నానని మీ బిల్లులో చెల్లింపు కోసం పదవీ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. అనంతరం తాగునీటి సరఫరా బాధితుల తరపున వకాల్తా పుచ్చుకొని ఎమ్మెల్సీ భరత్‌తో ఫోన్లో మాట్లాడారు. తాగునీటి సరఫరా బాధితులు ఎంపిపీ కార్యాలయానికి చేరుకొని తమ గోడును వినిపించిన సంగతి ఆయనకు తెలియజేశారు. అయితే ఎమ్మెల్సీ దష్టికి ఎంపీ దష్టికి ఆఖరికి మంత్రి దష్టికి తీసుకెళ్లిన తమ సమస్య పరిష్కారం కాలేదని రోడ్డెక్కి నిరసన తెలిపేందుకు సిద్ధమని ప్రకటించారు. తమ సమస్యను ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లడానికి ఐదు మండలాల తాగునీటి సరఫరా బాధితులు తాడేపల్లికి వెళితే తమని మధ్యలోనే ఆపేసి తిరుగుటపాలో పంపారని వారు వాపోయారు. తమ కుటుంబాలు రోడ్డున పడి అవమానాల పాలవుతున్నా నేతలు, అధికారులు స్పందించకపోవడం విచారకరమని బాధితులు మీడియాతో ఆవేదన వ్యక్తం. ఇదిలా ఉండగా ఎంపిపీ సమావేశం అనంతరం బాధితులందరూ మండల కార్యాలయానికి తాళం వేసి 42 వ జాతీయ రహదారిపై ధర్నాకు ఉపక్రమించారు. సుమారు గంట సేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. సంఘటనా స్థలానికి చేరుకున్న రాళ్ళబుదుగురు ఎస్సై డి.మునిస్వామి, పోలీస్ సిబ్బంది బాధితులను ధర్నా నిర్వహించాలని కోరిన వారు ససేమిరా అన్నారు. ఎమ్మెల్సీ భరత్ తమ దగ్గరికి వచ్చి హామీ ఇచ్చేంతవరకు తాము ధర్నాను విరివించబోమని భీష్మించుకు కూర్చున్నారు. దీంతో ధర్నా విషయాన్ని ఎస్ఐ పై అధికారులకు తీసుకెళ్లగా అంతలో ఎమ్మెల్సీ భరత్ అక్కడికి చేరుకున్నారు. వారిని సముదాయించి మండల సచివాలయ కేంద్రంలోకి తీసుకువెళ్లి వారితో సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ ఫోన్ ద్వారా మంత్రి పెద్దిరెడ్డికి విషయాన్ని తెలియజేయగా ఆయన సానుకూలంగా స్పందించి మార్చి నెలాఖరులోపు తాగునీటి బిల్లుల చెల్లింపుల ప్రక్రియపై చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, అనంతరం అసెంబ్లీ సమావేశాలు ఉన్న కారణంగా నెలాఖరుకు బిల్లుల చెల్లింపును చేయిస్తానని భరత్ ద్వారా చెప్పించారు. ఇదిలా ఉండగా పార్టీలోనే వ్యతిరేకత వ్యక్తం కావడంపై ఆ పార్టీ సోషల్ మీడియాలో కథనాలు రావడంపై ఎమ్మెల్సీ మండిపడ్డారు. ఈకార్యక్రమంలో వైసిపి నేతలు భాస్కర్‌రెడ్డి, రమణా నాయుడు, జగదీష్ నాయుడు, శ్రీనివాసులు మునస్వామి, కందస్వామి, ఐదు మండలాల్లో తాగునీటి సరఫరా చేసిన కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

దుక్కి దున్నుతూ.. మందులు చల్లుతూ...

వ్యవసాయ పనుల్లో రాణింపు

ప్రజాశక్తి - బాలాయపల్లి

'సమాజ పరిణామ క్రమంలో' వ్యవసాయాన్ని కనిపెట్టింది మహిళలే అన్న విషయం వాస్తవం.. అయితే పెత్తందారీ పాలనలో మహిళలను కేవలం వంటింటికే పరిమితం చేశారు. వ్యవసాయంలోనూ కేవలం కోతలు, నాట్లకే పెట్టుకుని పనులు చేయిస్తున్నారు. కూలి డబ్బులు ఇవ్వడంలోనూ వివక్ష చూపిస్తూ పురుషులకు ఒకలా, మహిళలకు మరోలా ఇస్తూ ఇప్పటికీ మహిళా కూలిని తేడాగానే చూస్తున్నారు. అయితే ఆధునిక మహిళ వ్యవసాయంలోనూ పురుషులతో పోటీ పడుతోంది. ఏ పనైనా చేసి తీరుతానని చెప్పడమే కాదు, ఆచరణలో చేసి చూపిస్తోంది. దుక్కి దున్నడం, విత్తనాలు చల్లడమే కాదు, ఏకంగా మందులను సైతం మహిళలు స్ప్రే చేస్తున్నారు. వ్యవసాయ పనుల్లో రాణిస్తున్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఈ ఏడాది (2023) థీమ్ 'డిజిటల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ జెండర్ ఈక్వాలిటీ' పేరుతో వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. వివక్షను బద్ధలకొడదాం. ఆడపిల్ల విద్యని ప్రోత్సహించడం, సమాజంలోని అన్ని విభాగాల నుంచి లింగ పక్షపాతాన్ని తొలగించాలనే ఉద్దేశంతో ఈ థీమ్ పెట్టారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో మహిళలు దూసుకుపోతూ పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నా ఎక్కడో ఒక చోట వివక్షత

ఎదుర్కొంటూనే ఉన్నారు. ఆ వివక్ష గోడలు బద్దలు కొట్టేందుకు ఏటా కషి చేస్తూనే ఉన్నారు.

ఆలోచనల్లో మార్పు రావాలి

చట్టాలే మహిళల అభివృద్ధికి పరిష్కారం కాదు.. ఆలోచనల్లో మార్పు రావాలి. అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా పరిస్థితులు బయటకు వెళ్లనిచ్చేలా లేవు. ఏ పని చేస్తున్నా 'ఆడపిల్లకు నీకు అవసరమా?' అని దెప్పి పొడుస్తూనే ఉంది. కొన్నేళ్ల కిందట మహిళలు చదువుకోవాలంటే ఎంతో కష్టపడాల్సి వచ్చేది. ఇప్పుడు జాతీ యంగా, అంతర్జాతీయంగా ఎన్నో మార్పులు వచ్చాయి. అప్పట్లో తల్లిదండ్రులే పిల్లల పెంపకంలో తేడాలు చూపించేవారు. అమ్మాయి, అబ్బాయి ఒకే పాఠశాలలో చదువుతున్నా ఇంటి పనులన్నీ ఆడపిల్లతోనే చేయించేవారు. మగవాళ్లు అన్నింట్లో ఎక్కువ అనే మనస్తత్వం అందరిలోనూ ఉండేది. అప్పటితో పోలిస్తే ఇలాంటి విషయాల్లో ఎంతో కొంత మార్పు వచ్చింది. కానీ పూర్తి స్థాయిలో లింగసమానత్వం సాధించడానికి ఇంకా కొంత సమయం పడుతుంది. ఇప్పటికే అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రభావం చూపిస్తున్నారు. కానీ వారి సంఖ్య స్వల్పమే. కొన్నాళ్లలో మరింత మెరుగ్గా మహిళలు దూసుకొచ్చే అవకాశం ఉంది. వ్యవసాయ పనులన్నింటిలోనూ రాణిస్తూ ఎటువంటి బెరుకు లేకుండా గ్రామాల్లో మహిళలు పనులు చేస్తుండటం గమనార్హం.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మహిళలు, బాలికలు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ కరుణ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం ఎస్‌పిఎస్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మనోహర్‌తో కలసి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళా హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహిళలకు, బాలికలకు కల్పించిన హక్కులు, చట్టాలపై చదువుకొనే రోజులలోనే పూర్తి అవగహన కలిగి ఉండాలన్నారు, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. అలాగే ఎవరైనా తల్లిదండ్రులు బాల్యవివాహాలు చేయడానికి ఒత్తిడి చేస్తే వెంటనే పోలీస్, స్త్రీశిశుసంక్షేమశాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. వారు సంబంధితా అధికారుల సహకారంతో బాల్యవివాహాలు జరగకుండా నిలుపుదల చేస్తారని తెలిపారు. బాలికల చదువు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని, వారు ఎంచుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఉషారాణి, ఆఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రూప్మిణి, అధ్యాపకులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌కు కోపమొచ్చింది..!

సచివాలయం ఎదుట నిరసన

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

వేతనాలు ఇవ్వలేదని, కూలి డబ్బులు రాలేదనే డిమాండ్లతో నిరసనలు చూశాం.. తమను పర్మినెంట్ చేయాలనే ఆందోళనలూ చూశాం. అయితే కాంట్రాక్టర్లకూ కోపమొస్తోంది.. అప్పులు తెచ్చి, నెలల తరబడి వడ్డీలు కట్టలేక, అంతో ఇంతో మిగులుతుందని ఆశించి భంగపడుతున్న కాంట్రాక్టర్లు భంగపడి రోడ్లపైకి వస్తున్నారు. వినూత్నంగా నిరసన తెలియజేసి తమ బాధను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సాహసిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిన విషయం విదితమే. అద్దె భవనాల్లోకాకుండా శాశ్వత భవనాలు త్వరితగతిన నిర్మించాలని వారం వారం కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో తిరుపతి రూరల్‌కు చెందిన ఓ కాంట్రాక్టర్ సచివాలయాల శాశ్వత భవన నిర్మాణానికి ముందుకొచ్చాడు. పెట్టుబడులు సొంతంగా పెట్టాడు. తిరుపతి రూరల్‌కు చెందిన శ్రీనివాసరావు అవిలాల, లింగేశ్వర్‌నగర్ సచివాలయాలను, లైబ్రరీలను రూ.70 లక్షలు పెట్టుబడి పెట్టి నిర్మించాడు. మొదటి బిల్లు రూ.20 లక్షలు వచ్చింది. చేసిన పనులకు ఇంకా 30 లక్షలు రావాల్సి ఉంది. పది నెలలుగా చేసిన బిల్లులు రాకపోవడంతో పంచాయతీ కార్యాలయ అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగాడు. అయితే వారినుంచి సరైన స్పందన లేకపోవడంతో 'ప్రభుత్వ పాలసీ అని, ప్రభుత్వం ఎపుడు విడుదల చేస్తే అపుడే వస్తుంది' అని చెప్పారు. అధిక వడ్డీలకు తెచ్చి కట్టడం వల్ల తమకు నష్టం తప్ప లాభం ఏంటి అరిచాడు. తమ చేతుల్లో ఏమీ లేదని, ప్రభుత్వం చేతిలో ఉందని అధికారులు చెప్పడంతో సోమవారం అవిలాల సచివాలయానికి, లైబ్రరీ భవనాలకు తాళాలు వేశారు. పంచాయతీ కార్యదర్శులు ప్రశ్నించడంతో తనకు బిల్లులు రాలేదని, తాళం వేసి ప్రభుత్వానికి నిరసన తెలుపుతున్నానని చెప్పాడు. అధికారులు బుజ్జగించడంతో ఉదయం 11 గంటలకు బీగాలు తీశాడు. ఇది తన ఒక్కడి సమస్యే కాదని, కాంట్రాక్టర్లు అందరూ ఈ విధంగానే ఇబ్బంది పడుతున్నారని 'ప్రజాశక్తి'కి కాంట్రాక్టర్ తెలిపాడు.

స్పందన ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం

అడిషనల్ ఎస్పీ జగదీష్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రజా సమస్యల పరిష్కావేదికగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయరాదని అడిషనల్ ఎస్పీ పి.జగదీష్ అన్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 18 ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి 18 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా అడిషనల్ ఎస్పీని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ అడిషనల్ ఎస్పీ బాధితుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించేలా ఆదేశాలు జారీచేశారు.

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న అడిషనల్ ఎస్పీ

నేటి నుంచి ఎస్వీయూలో 'న్యాక్ పీర్' కమిటీ సందర్శన

ఏర్పాట్లను పరిశీలిస్తున్న వీసీ కె.రాజారెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని ఛైర్మన్, ఏడుగురు సభ్యులతో కూడిన న్యాక్ పీర్ కమిటీ మార్చి 7-9 తేదీల్లో సందర్శించనుందని విసి ఆచార్య కె రాజారెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎస్వీయూ మూడు సార్లు న్యాక్ పరిశీలనకు వెళ్లి మంచి గ్రేడ్లు సాధించిందని , గడిచిన 2017 సంవత్సరంలో ఏ ప్లస్ సాధించిందని, ఐదేళ్ల తర్వాత మరలా నియమానుసారం మంగళవారం నుంచి న్యాక్ బంద పరిశీలన జరుగుతుందన్నారు. బోధన , పరిశోధన , అవస్థాపన సౌకర్యాలు , సామాజిక బాధ్యత , ఉద్యోగ పరికల్పన, ఉత్తమ ఫలితాలు వంటి అంశాల్లో ఎస్వీయూ మంచి ర్యాంకులను సాధించిందని , వాటి ప్రతిఫలాలు న్యాక్ ఉత్తమ గ్రేడ్ సాధించే దిశగా విశ్వవిద్యాలయం అడుగులు వేస్తుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎస్వీయూలో 54 శాఖలు , 88 కోర్సులు నడుస్తున్నాయని, పర్స్ సెంటర్ , సీమన్స్ ల్యాబ్, ప్రాచ్యపరిశోధన సంస్థ వంటివి గొప్ప శోధన కేంద్రాలని, హెల్త్ సెంటర్, గెస్ట్ హౌస్ ,వంటి సౌకర్యాలు యస్వీయూ సొంతమని , ఇవన్నీ న్యాక్ కమిటీ గుర్తిస్తుందని అన్నారు. విశ్వవిద్యాలయం హెచ్ ఇండెక్స్ , స్కోపస్ వంటి పరిశోధన సూచీలలో రాష్ట్రంలో ముందు వరుసలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఎస్వీయూ న్యాక్ డైరెక్టర్ ఆచార్య శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఏడు పాయింట్ల క్రైటీరియాతో 70వేల పుటలతో యస్ యస్ ఆర్2022 సెప్టెంబర్ లో పంపడం జరిగిందని , తేదీలు న్యాక్ కేంద్రకార్యాలయం ఇటీవల ఇవ్వడంజరిగిందని, నూతన విద్యావిధానం 2020 ని రాష్ట్రంలో ఎస్వీయూ మొదట అమలు చేయడం న్యాక్ పరిశీలనకు కలసి వస్తుందని, సోలార్ ఫవర్ , స్మార్ట్ బోర్డ్ టీచింగ్ వంటి వీటిలో ఎస్వీయూ ఆధునికంగా వుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆచార్యులు దామోదర రెడ్డి, రత్నాకర్ , కుసుమహరినాథ్ , వైవి రామిరెడ్డి, పిసి వెంకటేశ్వర్లు, జె ఆర్ చంద్రయ్య, డాక్టర్ ఫణి రమేష్, న్యాక్ కార్యాలయ సిబ్బంది జగదీష్ పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో మంచు మనోజ్ దంపతులు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారిని నూతన వధూవరులు మంచు మనోజ్, భూమా మౌనిక రెడ్డిలు దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. వారి వెంట తెలంగాణ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, మంచు లక్ష్మిలు స్వామివారిని దర్శించుకున్నారు. దర్శన అనంతరం మంచు మనోజ్ మీడియాతో మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలల్లో ఎన్నో వ్యతిరేకతలను చూసి పెళ్లి చేసుకొని కలిశామని, శివుడు ఆజ్ఞ వల్లే తమ వివాహం జరిగిందన్నారు. తనకు రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదని, ప్రజా సేవ చెయ్యాలన్న కోరిక వుందన్నారు.

3 లక్షల కోట్ల పెట్టుబడులపై వివరణ ఇవ్వాలి

ప్రజాశక్తి- తిరుమల

విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయన్న ప్రకటనపై మంత్రి గుడివాడ అమర్నాథ్ వివరణ ఇవ్వాలని బిజెపి నేత విష్ణువర్ధన అన్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ కు ముందు మంత్రి గుడివాడ అమర్నాథ్ రెండు లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని చెప్పారని,కానీ గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ నిర్వహించిన అనంతరం ముఖ్యమంత్రి 13 లక్షల కోట్లు వచ్చాయని చెప్పడం చాలా వ్యత్యాసం ఉందని ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులకు సంబంధించిన విషయంలో అంచనా లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లను కొనుగోలు చేసిన సంఘటనలు చూశామని, కానీ కొత్తగా 13న జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో పట్టభద్రులు కూడా ఓటర్లను కోనుగోలు చేసే పరిస్థితి రావడం మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు.

వేసవి భగభగలు

మార్చిలోనే మండుతున్న ఎండలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

మార్చి మొదటి వారంలోనే వేసవి భగభగలలో ఎండలు మండిపోతున్నాయి. పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగిపోతుంటే రాత్రిల్లో ఉక్కపోతలతో జనం అల్లాడుతున్నారు. మార్చి మొదటి వారంలోనే ఎంత తీవ్రత అధికంగా ఉంటే ఏప్రిల్, మే మాసంలో మరింతగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

కూలర్లు, ఏసీలకు పెరిగిన గిరాకీ..

ఉష్ణోగ్రత్తలు పెరిగిన నేపథ్యంలో చల్లదనం కోసం ఎయిర్ కూలర్లు, ఎయిర్ కండ్రిషన్లకు గిరాకీ పెరిగింది. పట్టణ, గ్రామీణ ప్రాంతవాసులు వీటి కొనుగోలు కోసం ఎగబడుతున్నారు. ఉక్కపోతలతో నగర, గ్రామీణ అని ఉక్కుపోతలతో అల్లాడుతున్నారు. మరో ఉపాధి కూలీల పరిస్థతి మండుతున్న ఎండల్లో అత్యంత దయనీయంగా ఉంది. ప్రభుత్వం వేసవికాలంలో దినసరి కూలిని పెంచడంతో పాటు ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయడంతో పాటు నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఎండలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

జాగ్రత్తలు తీసుకోవాలి..

ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. దినసరి కూలీలు ఉదయం పూట పనులు పూర్తి చేసుకొని ఎండ తీవ్రత ఎక్కువ ఉండే సమయాల్లో ఇండ్లకు చేరుకోవాలని, రోజుకు కనీసం 4 నుంచి 6లీటర్ల నీటిని తీసుకోవాలంటున్నారు వైద్యులు. మధ్యాహ్నం పూట ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే తప్పనిసరిగా గోడుగులు వినియోగించాలని, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్దులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ద్విచక్రవాహనాల్లో వెళ్ళేవాళ్ళు హెల్మెట్స్, టోపీలు, కంటి అద్దాలు ఉపయోగించాలని, డీహైడ్రేషన్ నుండీ కాపాడుకోవడం కోసం కొబ్బరినీళ్ళు, శీతలపానీయాలను తీసుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా పాస్ట్‌పుడ్స్, మాంసాహారం, బిర్యానీలు తగ్గించుకొని సురక్షితమైన తాగునీటిని సాధారణ రోజుల్లో కంటే ఎక్కువగా తీసుకోవడంతోపాటు ఆకుకూరలు, కూరగాయలతో కూడిన మితాహారం తీసుకోవడం శ్రేయోస్కరమని సూచిస్తున్నారు.

సమాజంలో మహిళలను గౌరవించాలి

ప్రజాశక్తి-నగరి: కుటుంబంలో నిర్ణయం తీసుకోవడంలో స్త్రీలను, పురుషులతో సమానంగా చూడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ అన్నారు. సోమవారం మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా కళాశాల మహిళా సాధికార విభాగం, బాలికల హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో మహిళా అక్షరాస్యత 65 శాతం మాత్రమే ఉండటం స్త్రీలు వెనకబడటాన్ని సూచిస్తోం దన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పుత్తూరు బార్ అసోసియేషన్ న్యాయవాది జానకి మాట్లాడుతూ బాలికలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా స్వావలంబన సాధించాలన్నారు. కళాశాల మహిళా విభా గం కన్వీనర్ ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ మహిళలు నిర్ణయాధికారం కలిగి ఉండాలని, స్వతంత్రంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పంకజ, చిన్నపాపమ్మ, సుహాసిని, శివలక్ష్మి, మునికుమారి, జేకేసీ మెంటర్ లాల్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: స్థానిక వైఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ ఎస్.కె.రుష్మ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ బి.అన్నపూర్ణ శారద మాట్లాడుతూ స్త్రీల హక్కులు, విద్య, సమానత్వంపై చర్చించడానికి ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం జరుపుకుంటామన్నారు. అనాదిగా స్త్రీలకు సమానత్వం లేకపోవడం వల్ల వారు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నాం న్నారు. ఈ పరిస్థితులు మారితేనే ప్రపంచం అభివృద్ధి చెందుతుందన్నారు. బాయ్ గోపాల్ జోషి పాశ్చాత్య వైద్యంలో పట్టా పొందిన మొట్టమొదటి భారతీయ మహిళా వైద్యురాలు అన్నారు. అనంతరం ఆమె జీవిత చరిత్ర విద్యార్థినీ, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు ఉపన్యాసం, వ్యాస రచన, బంద చర్చ పోటీలు నిర్వహించారు. కళాశాల ఐక్యు ఎసి కో-ఆర్డినేటర్ పి.వెంకటేశ, అధ్యాపకురాళ్లు సి.అరుణ, బి.ప్రసన్న లత, డి.లావణ్య కుమారి, కె.సరిత, జి.సౌజన్య, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

ప్రజాశక్తి-పాలసముద్రం: కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ వంటగ్యాస్ ధరలను తక్షణం తగ్గించాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు మండలంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ కార్యదర్శి పి మార్కొండయ్య మాట్లాడుతూ వంటగ్యాస్, నిత్యావసర సరుకులు, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అన్ని విధాలా ప్రజలను మోసం చేసి అంబానీ, బిర్లాల వంటి ధనికులను దేశంలోనే నెంబర్ వన్‌గా ఈ మోడీ ప్రభుత్వం చేస్తుందని వాపోయారు. అన్ని ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేసి కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారన్నారు. ఈ మోడీ ప్రభుత్వ నిరంకుశ పరిపాలనకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమితి సీపీఐ సభ్యులు ఏ కష్ణయ్య, మురళి, మోసే, సామెల్, పద్మజ, రాధా, సింధు, కుప్పమ్మ, భరద్వాజ్, చంద్రబాబు, మునస్వామి, దుర్గన్ తదితరులు పాల్గొన్నారు

తూతూమంత్రంగా మండల సమావేశం

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో గంగాధర నెల్లూరు మండల మీట్ తూతూ మంత్రంగా ముగించారు. గతంలో సుమారు 3 నుండి 4 గంటల పాటు మండల మీట్ జరిగేది. సోమవారం ఉదయం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అనిత అధ్యక్షతన మండల మీట్ జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం మాట్లాడుతూ మూడేళ్ల క్రితం ప్రజలకు నీరందించిన వారికి ప్రభుత్వం నుండి ఇంకా బిల్లులు రాలేదని వాపోయారు. ఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో ఎక్కువగా భూతగాద సమస్య కేసులు వస్తున్నాయని, ఈ సివిల్ కేసులపై పోలీస్ శాఖ పరంగా న్యాయం చేయలేమన్నారు. గంగాధర నెల్లూరు పీహెచ్ సీ డాక్టర్ షర్మిల మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ప్రస్తుతం మంచు వల్ల జ్వరాలు, జలుబు, దగ్గుతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాగునీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు హరిబాబు, బేబి, ఎంపీడీవో శ్రీదేవి, తహశీల్దార్ ఇన్నునాథన్, పలువురు అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి రథోత్సవం

ప్రజాశక్తి-సోమల: అశేష భక్త జనావళి గోవింద నామాల నడుమ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. మండలంలోని ఆవులపల్లె శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి రథోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి మూల విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను పంచారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను పలు రకాల పుష్పాలతో అలంకరించిన రథంపై ఆసీనులను చేసి భక్తజన సందోహం నడుమ పురవీధులలో ఊరేగించారు. టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. మహిళలు, పిల్లలు రథాన్ని లాగుతూ గోవిందా గోవిందా అంటూ పరవశించిపోయారు. పురవీధులలో భక్తులు స్వామి వారికి హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవానంతరం డోలోత్సవం నిర్వహించారు.

పోలింగ్ కేంద్రాల ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పలమనేరు ఆర్డీవో శివయ్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వర్తించే అధికారులలకు, తహశీల్దార్ శ్యాం ప్రసాద్ రెడ్డికి, రెవెన్యూ సిబ్బందికి క్రమ పద్ధతిలో ఏ విధంగా కూర్చోవాలి, ఏజెంట్లు విధులు ఎలా నిర్వర్తించాలి, పోలింగ్ సరళిని ఎలా నిర్వహించాలి అనే విషయాలను వివరించారు. ఎంపీడీవో నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివరత్నమ్మ, డిటి ప్రకాష్ బాబు, ఆర్ఐ పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా నగదు పంపిణీ

ప్రజాశక్తి-పెద్దపంజాణి: కోగిలేరు గ్రామపంచాయతీ పరిధిలోని పొట్టగానిపల్లెకి చెందిన రాజేష్ (42) సోమవారం ఉదయం అనారోగ్య కారణంగా మృతిచెందాడు. దీంతో వైఎస్సార్ బీమా పథకంతో అంత్యక్రియలకు తక్షణ సాయంగా రూ.10 వేలు మంజూరైనట్లు సర్పంచ్ రమేష్ బాబు తెలిపారు. గ్రామస్థుల సమాచారంతో సర్పంచ్ రమేష్ బాబు చొరవ తీసుకొని సచివాలయ వెల్ఫేర్ అధికారితో మాట్లాడి ప్రభుత్వం నుండి ఈ బీమా మంజూరయ్యేలా చేశారు. ఈ మొత్తాన్ని మతుడి భార్య భూదేవికి అందించారు. మిగిలిన రూ.90 వేలు త్వరలోనే బాధిత కుటుంబానికి అందించేందుకు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పరంధామ, పంచాయతీ కార్యదర్శి గణపతి, సచివాలయ వెల్ఫేర్ అధికారి నజీర్ భాష, వాలంటీర్ వినోద్, నాయకులు రెడ్డప్ప, ప్రభాకర్, నాదముని,హేమంత్ పాల్గొన్నారు.

జనావాసాలకు దూరంగా మాంసం వ్యర్థాలను వేయాలి



ప్రజాశక్తి-సోమల: మండలంలో చికెన్, మటన్ విక్రయిస్తున్న దుకాణ యజమానులు ప్రజల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకొని మాంసపు వ్యర్థాలను జనావాసాలకు దూరంగా వేయాలని ఈవో ఆర్డీ గఫూర్ అన్నారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో మాంసం విక్రయ దుకాణ యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాంసం వ్యర్థాలను మురుగునీటి కాలువల్లో, వంకల్లో, ప్రభుత్వ ఖాళీ ప్రదేశాలలో జనావాసాలకు దగ్గరగా వేయకూడదన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకొని గ్రామానికి దూరంగా జనావాసాలకు ఇబ్బంది లేకుండా వేయాలన్నారు. నిల్వ ఉంచిన మాంసాన్ని విక్రయించరాదని తాజా మాంసాన్నే విక్రయించాలని తెలిపారు. అదేవిధంగా దుకాణాల లైసెన్సుల రెన్యువల్‌ను సకాలంలో చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కుమార్, సచివాలయ సిబ్బంది, మాంసం విక్రయ దుకాణ యజమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్‌కు ధారాదత్తం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలైన అంబానీ, అదానీలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధారాదత్తం చేశారని పిసిసి మెంబర్ పోటుగారి భాస్కర్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ మణికష్ణలు ఆరోపించారు. ఇండియన్ బ్యాంక్ ఎదుట నల్లరిబ్బన్లు ధరించి కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ప్రజలకు విరివిగా రుణాలు లభించడం కోసం బ్యాంకుల జాతీయకరణ చేసిందన్నారు. అయితే బీజేపీ అధికారం చేపట్టాక ప్రధానమంత్రి మోదీ అంబానీ, అదానీలకు బాసటగా నిలవడంతో బ్యాంకులు నష్టపోతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా బ్యాంకుల వద్ద ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. త్వరలోనే గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు మరిన్ని కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శులు బుల్లెట్ రవి, కన్నన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు, నరసింహులు నాయుడు, ఉమేష్, పుష్పరాజు, నేతలు సుబ్రమణ్యంరెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రజక కుటుంబానికి న్యాయం చేయండి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తొట్టంబేడు మండలం శివనాథపురానికి చెందిన రజక మహిళ మునిరాజమ్మపై దాడి చేసి ఆమె జీవనాధారమైన తోపుడు బండిని ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం (ఏపీఆర్వీఎస్) తిరుపతి జిల్లా కమిటీ అధ్యక్షులు నిమ్మనపల్లి మునిరత్నం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సోమవారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రజక వత్తిదారులపై దాడులు, దౌర్జన్యాలు, లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే అధికార పార్టీకి చెందిన వారు మునిరాజమ్మపై దాడి చేశారని ఆరోపించారు. ముని రాజమ్మ పై దాడి చేసి తిరిగి ఆమెపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును బనాయించడం రజక వత్తిదారులపై జరుగుతున్న దాడులకు నిదర్శనంగా చెప్పుకోవచ్చన్నారు. మునిరాజమ్మకు తగిన న్యాయం చేయాలని లేనిపక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చూడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారు గండికోట ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి జోరేపల్లి దిలీప్ కుమార్, కోశాధికారి ఎం. రాధాకష్ణ, మహిళా నాయకురాలు జయంతి, ఇ. అమ్ములు, తాళ్లూరు పద్మనాభ, గండికోట నాగరాజు, కవిలి నాగరాజు, కె. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కులు కాపాడాలి : ఐద్వా

ప్రజాశక్తి-నాయుడుపేట: మహిళలపై అత్యాచారాలు, భౌతిక దాడులు భారతదేశంలో నానాటికి తీవ్రం అవుతున్నాయని ఐద్వా నేత బి పద్మమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి సమగ్రమైన చట్టాలు ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే మహిళలకు హక్కులు వస్తాయని..సమాజంలో గౌరవంగా జీవించగలుగుతారని ఆమె అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 8వ తేదీన మహిళలు సమాజంలో పాత్ర అనే అంశంపై సదస్సును సుందర్ రామిరెడ్డి భవన్‌లో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. సదస్సుకు నాయుడుపేటలోని మహిళలు విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని ఆమె ప్రజలను కోరారు. ఐద్వా నాయకురాలు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

డేవిడ్ రీస్‌లో ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఏర్పేడు మండలంలోనీ డేవిడ్ రీస్ ఆసుపత్రి లో ఉచిత వైద్య శిబిరాన్ని ఆసుపత్రి అడిషనల్ డైరెక్టర్ వై ప్రవీణ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఏర్పేడు, ఆమందూరు, బాలకష్ణాపురం, సీతారాంపేట, మేర్లపాక, నచ్చనేరి, నాగంపల్లి, దుగ్గపేరి, రాజులపాళ్యం, పరమాలపల్లి, ఆముదూరు, బిందెయపల్లి, కష్ణంపల్లి గ్రామాల నుంచి విచ్చేసిన దాదాపు 300 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో డాక్టర్ రజిని, డాక్టర్ ఆల్బర్ట్ మోజస్, డాక్టర్ సందీప్, డాక్టర్ జీవన్, తదితరులు వైద్య సేవలు అందించారు.

కిడ్నీ రోగులకు అండగా నెఫ్రోప్లస్

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి: స్థానిక ఏరియా ఆసుపత్రి పరిధిలో నిర్వహిస్తున్న నెఫ్రో ప్లస్ డయాలసిస్ సెంటర్ పేద కిడ్నీ రోగులకు అండగా నిలుస్తోంది. సుమారు ఏడేళ్లుగా ఇక్కడ డయాలసిస్ కేంద్రాన్ని నడుపుతున్నారు. శ్రీకాళహస్తి పరిధిలోనే కాకుండా సత్యవేడు, సూళ్లూరుపేట పేట నియోజకవర్గాల నుంచి కూడా ఇక్కడకు వచ్చి కిడ్నీ రోగులు డయాలసిస్ చేసుకుంటున్న పరిస్థితి. రోజులో సుమారు 50 డయాలసిస్ పేషెంట్లు ఇక్కడ డయాలసిస్ చేసుకుంటున్నారని డాక్టర్ రమణ, ఇన్‌ఛార్జి రమణ, మేనేజర్ పుదూరు గిరి తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కిడ్నీ రోగికి నెఫ్రో ప్లస్ సంస్థ తరపున ఉచిత డయాలసిస్ సేవలు అందుతాయని వారు తెలిపారు. డయాలాసిస్ రోగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ.10 వేలు పెన్షన్ సాయం చేసి ఆదుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు.

వైసీపీ నుంచి టీడీపీకి చేరికలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు సత్రవాడ మునిరామయ్య తనయుడు సత్రవాడ ప్రవీణ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రాజెక్టు వీధికి చెందిన పలువురు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. మాజీ మంత్రి బొజ్జల గోపాలకష్ణారెడ్డి సతీమణి బొజ్జల బందమ్మ వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, శ్రీకాళహస్తి ప్రశాంతంగా ఉండాలన్నా టీడీపీ అధికారంలోకి రావాలని బొజ్జల బందమ్మ అభిప్రాయపడ్డారు. పార్టీలో చేరిన వారిలో సాయి కుమార్, కుమార్, ముని కుమార్, షబ్బీర్, వెంకటేష్, తిరుముల, ప్రేమ్, వినయ్, తెట్టు ముని, బాలాజీ, అర్ముగం, ముని, నాగరాజు, గంగయ్య తదితరులు ఉన్నారు.

గిరిజనులపై దాడులకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-రేణిగుంట: గిరిజనులపై దాడులకు పాల్పడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ హెచ్చరించారు. మల్లవరం ఎస్టి కాలనీలో గిరిజనులపై దాడి జరిగిన విషయమై మాట్లాడారు. సోమవారం మల్లవరం ఎస్టి కాలనీని ప్రత్యక్షంగా సందర్శించి బాధిత గిరిజన మహిళల్ని పరామర్శించి ఓదార్చారు. జరిగిన ఘటనపై ఆరా తీశారు. ఘటనపై సమగ్ర విచారణ జరపాలని రేణిగుంట అర్బన్ పోలీసులకు సూచించారు. సిపిఎం నాయకులు వెంకటరమణ, కేవీపీఎస్ నాయకులు సెల్వరాజ్ పాల్గొన్నారు.

శ్రీరామలో మహిళల ఆత్మరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడీ మార్గంలోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల మహిళ రక్షణ విభాగం, జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో సోమవారం మహిళ ఆత్మరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. తిరుపతి నవీన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమి వారు కళాశాలలోని విద్యార్థినులకు విపత్కర పరిస్థితుల్లో ఎలా రక్షించుకోవాలన్న విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, కళాశాల సెక్రెటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవిందుకుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.జయచంద్ర, కన్వీనర్ డాక్టర్ మునిశంకర్, చక్రిశ్రీధర్ విద్యార్థినులు పాల్గొన్నారు.

9న శ్రీసత్య సాయి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఈనెల 9వ తేదీ తిరుపతి నగర పరిధిలోని కేశవాయనిగుంటలోని శ్రీసత్య సాయి మందిరంలో భగవాన్ శ్రీసత్య సాయిబాబా విగ్రహం ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్యసాయి సేవాసంస్థల జిల్లా అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్ తెలిపారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2011 తర్వాత ఆలయ అభివద్ధి కార్యక్రమాలు వేగవంతం చేస్తూ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

చిన్నప్పటి నుంచే పొదుపు చేయాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: చిన్నప్పటి నుంచే బ్యాంక్‌లో పొదుపు చేయడం నేర్చుకోవాలని ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ శ్వేత అన్నారు. సోమవారం మండలంలోని తుంబకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీరో ఖాతా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు హరినాధ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ పాఠశాల దశ నుండే చిన్న మొత్తాల పొదుపులను ప్రారంభించాలని తెలిపారు. పొదుపు చేయడంతో అభివద్ధికి తోడ్పడుతుందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులందరూ పొదుపు చేయడం అలవర్చుకొని క్రమం తప్పక బ్యాంకు లావాదేవీలు చేయాలన్నారు. అనంతరం 50 మంది విద్యార్థినీ, విద్యార్థుల చేత జీరో నిల్వ ఖాతాలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ శివయ్య, టీచర్లు సుబ్రహ్మణ్యం, నాగయ్య, మహేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని నెల్లిపట్ల గ్రామంలో వెలిసిన శ్రీ మరగదాంబ సమేత మార్గసాహేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం స్వామి కల్యాణం కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మూలవిరాట్టుకు ఉదయం పంచామతాభిషేకం, విశేష పూజలు చేశారు. అనంతరం శ్రీ మరగదాంబ మార్గసాహేశ్వరస్వామి ఉత్సమూర్తులకు పట్టువస్త్రాలు, వివిధ రకాల పూలు, ఆభరణాలతో ప్రత్యేక వేదిక పై ఆసీనులుచేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణాల మధ్య స్వామి, అమ్మవార్ల మాంగళ్యధారణ శైవ సంప్రదాయం ప్రకారం స్వామి సుబ్రమణ్యస్వామి బందంతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి, స్థానిక ఇండియన్ గ్యాస్ యజమాని కష్ణవేణి జయకుమార్ పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు వారిని ఆహ్వానించి కండువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి, జగదీష్, లోకనాథ్ రెడ్డి, విజయ్, శీనప్ప, సుబ్రహ్మణ్యం, విశ్వనాథ్, నాగరాజు, మునిస్వామి, ఉపేంద్ర, గోపి నాయుడు, నందగోపాల్, బి.మునస్వామి, బాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-నగరి: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఆర్డీవో సుజన, డీఎస్పీ రవికుమార్, నగరి, నిండ్ర, విజయపురం మండలాల మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్, సీఐ, ఎస్ఐలతో సోమవారం సమావేశమయ్యారు. ఎన్నికల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికలు ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. డీఎస్పీ రవి కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతాలు కలగకుండా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, నగరి, నగరి రూరల్ సీఐలు శ్రీనివాసంతి, రాజశేఖర్, తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి అన్నదానానికి విరాళం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ నిత్యాన్నదాన పథకానికి సూళ్లూరుపేటకు చెందిన కె.రఘు రామయ్య అనే భక్తుడు సోమవారం రూ.50,016 విరాళంగా అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆ విరాళం స్వీకరించారు. దాతకు కతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనరు మల్లిఖార్జున ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడి మృతి

ప్రజాశక్తి-కార్వేటినగరం: మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మునీర్ బాషా అనారోగ్యంతో మతి చెందారు. సోమవారం మునీర్ బాషా మతదేహానికి జిడి నెల్లూరు టీడీపీ ఇన్‌ఛార్జి చిట్టిబాబు నాయుడు, పరిశీలకులు జయప్రకాష్ నారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా టిడిపి నాయకులు తలారి రెడ్డప్ప, మండల పార్టీ అధ్యక్షులు చెంగ్రాయల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, పర్వేజ్, నౌషద్, ముజీబ్, సబీర్, దామోదరం, సందని, తిరుమలనాద్, రవియాదవ్, జగన్నాధం, సోము, రవికుమార్ తదితరులు నివాళులు అర్పించారు.

కళాకారుడు మోహన్ నాయుడు...

ప్రజాశక్తి-వెదురుకుప్పం: కళాకారుడు, పౌరాణిక నాటక రంగ ప్రావీణ్యుడు మోహన్ నాయుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలు.. మద్దిపట్లపల్లి మోహన్ నాయుడు చెన్ను గారిపల్లి గ్రామానికి చెందినవాడు. సోమవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన ఆకస్మిక మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని మండల కళాకారులు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో మహా భారతం చరిత్రను ఎంతోమందికి పౌరాణిక నాటకాల్లో విద్యాదానం చేసిన మహనీయుడు అని తెలిపారు. ఆయన గ్రామంతో పాటు వెదురుకుప్పం మండలానికి వీధి నాటకాల పేరు తెచ్చిన సష్టికర్త అని వారు వాపోయారు. మహాభారత ఇతిహాసాలలో దుర్యోధనుడు, దుశ్శాసనుడు , భీముడు ఇలా ఏ పాత్ర కట్టిన అందులో ఒదిగి పాతకులను అలరింప చేసేవాడన్నారు. ఆయన మరణించడంతో మంచి కళాకారుడిని కోల్పోయామని వారు కన్నీటి పర్వంతమయ్యారు. టీడీపీ, వైసీపీ స్థానిక నాయకులు ఆయన మతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

అక్రమంగా తరలిస్తున్న బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలో అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు, స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం మండల శివారులోని బొలెరో వాహనంలో తరలిస్తున్న బియ్యాన్ని ముందస్తు సమాచారంతో దాడులు నిర్వహించి పట్టుకున్నామని స్థానిక పోలీసులు తెలిపారు. 1850 కేజీల బియ్యాన్ని, బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కష్ణయ్య తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని అధికారులకు మండల తహశీల్దార్ అప్పగించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక, బియ్యం, గంజాయి, నాటు సారా అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి-నగరి: ఫ్లూ కారణంగానే ప్రస్తుతం జ్వరాలు వస్తున్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. సోమవారం స్థానిక ఏరియా ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యులకు జ్వరాలపై తగిన సలహాలు, సూచనలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఊపిరి పీల్చుకుంటుండగా దాదాపు అదే లక్షణాలతో ఉండటంతో ప్రజలు ఆందోళనకు గురౌతున్నారని, అయితే ఈ జ్వరాలకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం వస్తున్న జ్వరాల్లో చాలా వరకు ఇన్‌ఫ్లూఎంజైమ్ ఉపరకం హెచ్3ఎన్2 వైరస్ కారణమని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ గుర్తించిందన్నారు. సాధారణ జ్వరం, నిరంతరం దగ్గు రావడం, కొందరిలో శ్వాసకోశ సమస్యలు ఉండటం ఈ వైరస్ ముఖ్య లక్షణాలన్నారు. విచక్షణా రహితంగా యాంటీబయాటిక్స్ వాడరాదన్నారు. సీజనల్ జ్వరం 3 రోజుల్లో తగ్గితే వైరస్ వల్ల వచ్చే జ్వరం 5 నుంచి 7 రోజుల్లోపు తగ్గుతుందన్నారు. దగ్గు 3 వారాల వరకు కొనసాగుతుందన్నారు. లక్షణాలున్నవారు మాస్కులు ధరించడం, చేతులు క్రమం తప్పకుండా సబ్బుతో కడుక్కోవడం, వీలైనంత ఎక్కువగా ద్రవపదార్థాలు తీసుకోవడం చేయాలన్నారు. చేతులు కలపడం చేయరాదన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయరాదన్నారు. సొంత వైద్యం చేసుకోకుండా, వైద్యులను సంప్రదించి మందులు వాడాల న్నారు. జ్వరం తగ్గేవరకు ఇతరులకు దూరంగా ఉండాలన్నారు.

చదువుపై క్రమశిక్షణ కలిగి ఉండాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: చదువుపై క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగి ఉండాలని విశ్రాంత అధ్యాపకులు శ్రీరాములు రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ విద్యావాణి 21వ సంచిక ఆవిష్కరణ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు లలిత ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంత అధ్యాపకులు శ్రీరాములు రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ, నైతిక విలువలు చదువుపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెంచి, విద్యార్థినీ, విద్యార్థులను గొప్ప స్థాయికి తీసుకెళుతాయన్నారు. పాఠశాలలో అందించే విద్య ఉపకరణాలను విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకుని విద్యపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు లలిత మాట్లాడుతూ మంగళ విద్యా వాణి 21వ సంచిక ముద్రణకు ఆర్థిక సహాయం అందించిన విశ్రాంత అధ్యాపకులు శ్రీరాములు రెడ్డికి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు అరుణ శివప్రసాద్, అమర్‌నాథ్‌రెడ్డి, రమాదేవి, సంజీవి, పిళ్ళారప్ప, ప్రేమ కష్ణ, కవిత, మోహన్ రెడ్డి, ధన శేఖర్, భారతి లు పాల్గొన్నారు.

పని దినాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-సోమల: మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన ఉపాధి పనులలో కూలీలు మార్చి నెలాఖరులోపు 100 రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ దినకర్ బాబు కోరారు. సోమవారం ఉపాధి సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీ నుండి కొత్త పని దినాలు ప్రారంభం అవుతాయి కాబట్టి మార్చి 31 లోపు 100 రోజుల పని దినాలను కూలీలు పూర్తి చేసుకునేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.